RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపుటి: 2 సంచిక : 100 ఆదివారం ఫిబ్రవరి2 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# యూత్ రాష్ట్ర అధ్యక్షుడు సన్మానించిన సిద్దిపేట యూత్ కాంగ్రెస్ కమిటీ



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్: ఈ నెల 4 న గాంధీభవన్ లో జరగబోయే ప్రమాణస్వీకారం కార్యక్రమంలో అందరు హాజరు కాగలరు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డి..నేడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరన్ రెడ్డి ని హైదరాబాద్ లో కలిసి ఘన గా సన్మానించిన రాష్ట్ర నేత పూజల గోపీ కృష్ణ. అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ శివ చరణ్ మాట్లాడుతూ ఈ నెల 4 న గాంధీ భవన్ లో జరగబోయే ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మండల.అసెంబ్లీ. జిల్లా. రాష్ట్ర కమిటీ సభ్యులు అందరు పలుగోనలి అని అన్నారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ బాను.ఇన్చార్ కృష్ణ జి.రాష్ట్ర మంత్రులు వస్తున్నారు అని చెప్పారు.త్వరలో నే సిద్దిపేట లో యూత్ కాంగ్రెస్ సమావేశం పెడుతున్న అని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పవన్.జిల్లా ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసాత్. మండల అధ్యక్షుడు కరుణాకర్.సందీప్.అజ్మత్. ప్రతాప్.బబ్బు. అరవింద్. నరేష్.అసిఫ్.తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది



-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్ధిపేట జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

# బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




మనప్రజాప్రతినిధి//హాలియా: బిఆర్ఎస్ వార్డు అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాలియా మున్సిపాలిటీ, అలీనగర్, 2వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు షేక్ ఎక్బాల్ గారికి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెయ్యి విరగడం వలన వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ చాపల సైదులు, సురభి రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ్య, విరిగినేని శ్రీరాములు, షేక్ జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ గా ప్రమోషన్




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా: జిల్లా పోలీస్ కార్యాలయం సూర్యాపేట ప్రమోషన్ ఆర్డర్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నందు పనిచేస్తున్న ఆరుగురు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ లభించింది. ఈ సందర్భంగా వారు ఎస్పీ నుండి ప్రమోషన్ ఆర్డర్ పత్రాలను అందుకున్నారు. ప్రమోషన్ పొందిన ఏఎస్ఐ లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తన కార్యాలయం నందు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, క్రమశిక్షణతో ఉంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. అనుభవాన్ని కొత్త వచ్చిన సిబ్బందికి నేర్పాలని కోరారు.ప్రమోషన్ పొందిన వారు.పి.శ్రీనివాసులు మెళ్ళచెరువు పీఎస్, పి. మల్లయ్య మద్దిరాల పిఎస్, జే.శ్రీనివాసు కోదాడ రూరల్ పియస్, ఖయ్యూమ్ కోదాడ ట్రాఫిక్ పిఎస్, నరేందర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ సూర్యాపేట, సిహెచ్. వెంకన్న సీసీఎస్ సూర్యాపేట.ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం పోలీసు సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌడ్ సెక్షన్ సూపరిటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు భద్రత




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ పి.వెంకటకృష్ణ కుటుంబ సభ్యులకు రూ. 7,99,790/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు

# యువజన కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన సాదుల పవన్ కుమార్



మనప్రజాప్రతినిధి//హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ. అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, సాదుల.సాయిప్రతాప్, బబ్బు, అజ్మత్ , రషీద్, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్




మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:విద్యార్థుల్లో సృజనత్మాకత ను వెలికి తీసేందుకు, పాఠాలలోని అంశాలను ప్రయోగత్మక పద్ధతి లో రూపొందించేలా ఓ ప్రైవేట్ పాఠశాల ఎగ్జిబిషన్ ను నిర్వహించి అందరిని ఆకట్టుకుంది. శనివారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సైన్స్ ఇండస్ యూనివర్సల్ స్కూల్ యాజమాన్యం వినూత్నంగా సైన్స్, మ్యాథ్స్, ఆర్ట్స్ లలో వివిధ అంశాలకు సంబంధించి ఎగ్జిబిషన్ ను నిర్వహించింది. మాములుగా సైన్స్ ఫెయిర్ సైన్స్ కు సంబంధించిన అంశాలే నిర్వహిస్తారు అయితే ఇక్కడ సైన్స్ లో ఆసక్తి లేని వారి కోసం మ్యాథ్స్, ఆర్ట్స్ లలో సైతం వివిధ అంశాలను విద్యార్థులు రూపొందించారు. మొదటి తరగతి నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు వివిధ అంశాలతో నమూనా లను రూపొందించారు.ఇక ఇక్కడ ప్రదర్శించిన నమూనాలలో రైలు ఇంజిన్ పనితీరు, తక్కువ ఖర్చు తో నీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, మైక్రో స్కోప్ పని తీరు ఉన్నాయి. ఇక పవన విద్యుత్ ఉత్పత్తి నమూనాను భార్గవ్ రెడ్డి రూపొందించగా, భూమి పరిభ్రమణ గురించి 6వ తరగతి కి చెందిన మొహమ్మద్ షోయబ్ బృందం రూపొందించి సందర్శకులకు చక్కగా వివరించడం విశేషం. శరీరం లో రక్త ప్రసరణ, ఊపిరితిత్తుల పని తీరు, విద్యుత్ శక్తిని యంత్రిక శక్తి గా మార్చే తీరు లాంటివి సైతం ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించగా చూసిన విద్యార్థుల తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఇక వ్యవసాయం, అడవి, ఆక్వారియం, గ్రీన్ హౌస్ లాంటివి గురించి వివరించేలా 6వ తరగతి విద్యార్థిని సాయి తనూష నమూనా ను రూపొందించి వివరించింది. ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి 5వ తరగతి విద్యార్థుల బృందం రూపొందించిన నమూనా సైతం అందరిని ఆక్కట్టుకునెలా ఉంది. ఇక ప్రత్యేకంగా ఆర్ట్స్ గేలరీ చూసే వారందరిని ఆలోచించేలా చేసింది. పిల్లలు రూపొందించిన పెయింట్స్ బాగున్నాయని చెప్పవచ్చు.ఇక ఒకటవ తరగతి విద్యార్థులు సైతం కరెన్సీ నోట్లు, నాణాలు, ధాన్యం మొక్కలు, మొక్కలలో రకాలు, వివిధ జంతువుల జీవన విధానం లాంటివి రూపొందించి చూడటానికి వచ్చిన వారిని మెచ్చుకునేలా చేసింది. ఇలా ఈ రోజు పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ తో సందడి నెలకొంది.ఇక ఇస్రో సంస్థ మంగళ్ యాన్-2 ను చంద్ర గ్రహం లోకి పంపగా, మంగళ్ యాన్-3 పేరుతో రూపొందించిన నమూనాను పాఠశాల ఎంట్రన్స్ లో ఉంచగా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన వారు ప్రతి ఒక్కరు పరిశీలించడం గమనార్హం.పిల్లల్లో సృజనత్మకత ను వెలికి తీసేందుకు, క్లాసుల్లో చెపుతున్న పాఠాలను ప్రాక్టికల్ గా చూపించేందుకు విద్యార్థులల్లో ఆలోచనా శక్తిని ప్రేరేపించేందుకు రెండో సారి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ చంద్రికా రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్, టీచర్లు పేర్కొన్నారు.

# కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




మనప్రజాప్రతినిధి//హాలియా:హాలియా మున్సిపాలిటీ, ఇబ్రహీంపేట 1వ వార్డుకు చెందిన పేరూరి కొటయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన



నాగార్జునసాగర్ మాజీ శాననన భ్ర్యలు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ ఇంచార్జ్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ, చాపల మహేష్, ఆవుల అశోక్, మన్నే పల్లి, పేరూరి శ్రీనివాస్, పేరూరి గోవిందు, పేరూరి శ్రీకాంత్, అనుముల శంకర్, ఆడెపు సైదులు తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( పి ఎస్ సి డబ్ల్యూ యు ) (టి యు సి ఐ అనుబంధం)రాష్ట్ర రెండవ మహాసభ ఇల్లందు పట్టణం లో ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగిందని రాష్ట్ర కమిటీ లో సత్తుపల్లి నుంచి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్, రీజీయన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని ప్రగశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి. వై .పుల్లయ్య తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా పరిశ్రమంలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది. వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ సులభ్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందనీ వారు తెలిపారు.

# బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఈగ శ్వేతా రాజ్ ముదిరాజ్



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ దమ్మెగూడ: బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా ఈగ శ్వేత రాజ్ ముదిరాజ్ నన్ను నియమించినందుకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఆల్కలంబ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి అన్నగారికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సునీత రావు ,మరియు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ రాజొల లక్ష్మక్క , మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ మరియు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చింత నిర్మలా,స్టేట్ సెక్రటరీ అనంతలక్ష్మి , జిల్లా జనరల్ సెక్రెటరీ మెరుగు సునీత మరియు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాతోటి అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు అందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు మరియు నన్ను నమ్మి నాకు ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు పార్టీ పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

# ప్రభుత్వ పారశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్టు బహూకరించిన సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి



మనప్రజాప్రతినిధి//చేగుంట: చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్టు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పరంజ్యోతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి, రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, మనోహర్ రావు, చల్లా లక్ష్మణ్, పీటి శారద, అయిత కార్తీక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక //మెదక్ జిల్లా :మండల కేంద్రమైన చేగుంట లో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం వద్ద పతాకావిష్కరణ చేసి మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంఘం నుండి బస్టాండ్ వరకు భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మ్యాకల రవి, ఉపాధ్యక్షులు నాగులు, సంతోష్, సతీష్, భూములు, రాజు, అనిల్ తుమ్మ చంద్రమోళి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై కె.సి.అర్ ఆరోపణలు



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:( ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరిగా అందడం లేదని, నేను కొడితే గురిచూసి కొడతానని, ఇక ప్రభుత్వంపై దండయాత్ర నని కె.సి.ఆర్" బీరాలు పలకడాన్ని పనికిరాని, పసలేని ఆరోపణలు' అని, "సౌత్ ఇండియా రాహుల్ గాంధీయూత్ ఫోర్స్ నాయకులు చీళ్ళ నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తొమ్మిదిన్నరేళ్ల కె.సి.ఆర్ పాలన అంతా అవినీతి, అక్రమాలే రాజ్యమేలే యని అనర్హులకే పథకాల పేరిట ప్రజాధనం పంచ బడించని, కె.సి.ఆర్. చెమట, రక్తం చిందించి కట్టిన "కాళేశ్వరం" ప్రాజెక్టు ప్రారంబించిన మూడు నెలలకే నెర్రలిచ్చిందని, లక్ష కోట్లు ఖర్చు చూపించి, అందినకాడికి దండు కన్నారని, "ధరణి పేరుతో భూథొపికి భారిగా జరిగిందని , ""ఫోన్ ట్యాపింగ్ "తో అసాంఘిక కార్యకలాపాలకు, దేశ దొహానికి %-%పాల్పడ్డారని, వీటి ఫలితమే ప్రజలు ప్రతి పక్ష్యనికి పరిమితం చేశారని, అయినా కల్వకుంట్ల కుటుంబం సి.ఎం. రేవంత్ రెడ్డిపై, మంత్రులపై పచ్చి అబద్ధాలను పిచ్చిపిచ్చిగా ప్రచారం చేశారని, దాని ఫలితమే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు ,కోల్పోయి సున్నా సిట్లకే పరిమితం. అయిందని, ఇదంతా " కె.సి.ఆర్ అవినీతి దండయాత్ర ఫలితమేనని వారు ఘాటుగా స్పందించారు. కె.సి.ఆర్ నాడు నియంత పోకడలతో 'సెక్రటేరియట్ కు వెళ్లలేదని, నేడు ప్రతిపక్ష నాయకుడిగా వుండి కూడా అసెంబ్లీకి వచ్చి, ప్రజాసమస్యలపై మాట్లాడడం లేదని, ఇలాంటి అసమర్థుడ్ని ఎందుకు గెలిపించామా అని గజవెల్ ప్రజానీకం మదన పడుతుందని వారు అన్నారు. కె.సి.ఆర్ నిర్వాకం వల్ల తెలంగాణ ధనిక రాష్ట్రం - అప్పులపాలైందని, ఈయన చెత్త డైరెక్షన్ , మద్దతువల్ల ప్రక్క రాష్ట్రం కూడా సంకనాకిందని వ్యంగ్యంగా అన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవుదినం గా ప్రకటించాలి



మనప్రజాప్రతినిధి//చేగుంట: శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని మండల అధ్యక్షుడు బద్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,నేడు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు,ఈ సందర్భంగా బద్యనాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి,గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్డ్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశారుఈ సమావేశంలో బద్య నాయక్, ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్ర సింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్ , సుభాష్ నాయక్,శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేస్త్రి మృతి



ప్రజా ప్రతినిధి //ఆందోల్ నియోజకవర్గం: అల్లాదుర్గం విద్యుత్ షాక్ తగిలి మేస్త్రి మృతి చెందిన ఘటన అల్లాదుర్గం మండలం ఐబి చౌరస్తాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రేగోడు మండలం ఆర్ ఇటిక్యాల గ్రామానికి చెందిన నారాయణ మేస్త్రి తమ్ముడు బాలరాజు అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో వారి ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా, ఇంటి ముందే ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ షాక్ తగిలి గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలరాజు (40) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. 11 కెవి విద్యుత్ లైన్ ను అక్కడనుండి మార్చాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. ఈ మృతికి కారణం విద్యుత్ అధికారులేనంటూ విద్యుత్ అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన

## మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్ మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపన రూపాయలు 3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు .అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ..ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తీ, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు.మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మనప్రజాప్రతినిధి//ఉప్పల్: వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు ఆర్థిక భరోసా



మనప్రజాప్రతినిధి//చేగుంట: బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. మండల పరిధిలోనీ నిరుపేదలు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నర్సింగ్ మండల్ వల్లభపూర్ గ్రామనికి చెందిన బత్తుల్లా కొమురయ్య 30,000వెల రూపాయలు చెక్కును దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు . అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. ఈ మేరకు వైద్య చికిత్సకు సహకారం అందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ ముజామిల్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,అంచనూరి రాజేష్,యూత్ ,మండల అధ్యక్షులు మోహన్ నాయక్, నర్సింగ్ ఫిషర్ అధ్యక్షులు సుధాకర్, జానీ బహి, ఇమ్రాన్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా



మనప్రజాప్రతినిధి// మేడ్చల్ బోడుప్పల్:- రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా తోటకూర వజ్రేష్ యాదవ్

-మండి వాసులకు మద్దతుగా నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగచెర్ల మేకల మండిలో మేకల రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్ళి వారికి సంఘీభావం గా తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేకల మండిలో గత 25 సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు ఉన్న డబ్బులు ధ్వేయంగా కాంట్రాక్టర్ పట్టించుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. మొన్నటితో కాంట్రాక్టర్ ముగియడంతో అధికారులు మండికి తాళాలు వేయటంతో మండినే నమ్ముకొని ఉన్న కార్మికులు,రైతులు,కటింగ్ వాలాలు అందరూ ఆందోళన చెందటంతో మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులతో మాట్లాడి ప్రస్తుతం సమస్యను పరిష్కారించి తాళాలు తెరిపించారు. ఈ సమస్య శాశ్వత పరిష్కరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
-ఈ నెల 3నుండి 10వరకు నామినేషన్ల స్వీకారణ 27న ఎన్నికలు
-పక్కడబందిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ లకు ఆదేశం
-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి ఉమ్మడి నల్గొండ ఖమ్మం




వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శనివారం నాడు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న స్క్రూట్ ని, 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా చెయ్యాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సహాయం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం:-మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లల్లో విక్రమ్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి జనవరి 26 మహా హారతి కార్యక్రమం ట్యాంక్ బాండ్ లో జరిగిన ప్రమాదంలో నాగారం మున్సిపాలిటీ కి చెందిన సిలివేరి అజయ్ ప్రమాదవశాత్తు మరణించిన వార్త తెలిసింది ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి భారత్ మాత ఫౌండేషన్ నుండి 20లక్షలు ఆర్థిక సాయం అందించడం జరిగింది నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి భరత్ మాత ఫౌండేషన్ వారితో సంప్రదింపులు చేసి వారి ఆర్థిక స్థితిగతులు వారికి వివరించి వారి నిరుపేద కుటుంబం ఎదిగిన కొడుకును పోగొట్టుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని అభ్యర్థించారు అలాగే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారిని అభ్యర్థించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో 20 లక్షలు రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లల్లో విక్రమ్ రెడ్డి , మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మార్కండేయ స్వామి

# జయంతి వేడుకలు



మనప్రజాప్రతినిధి//కోసిగి,: మండల కేంద్రం కోసిగి లో పద్మశాలి కుల బాంధవుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో వేకుజామున నుంచి ఆలయ అర్చకులు వీరేష్ స్వామి, వేద పండితులు ఆదోనికి చెందిన గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి జలాభిషేకం, పంచామృత అభిషేకం, వెండి కవచ అలంకరణ గావించి



మహా మంగళ హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో వందలాదిమంది భక్తుల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వేద మంత్రాలు పటిస్తుండగా మేళా తాళాలు శాస్త్రోక్త గా కమనీయంగా కళ్యాణం నిర్వహించారు. కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి నరసింహులు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వై ఆంజనేయులు, ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాతో సన్మానం చేశారు. జ్ఞాపికను అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజల్లో వందలాదిమంది భక్తాదులు పాల్గొన్నారు.

## ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే

# కఠిన నిర్ణయాలు తీసుకుంటాం




మనప్రజాప్రతినిధి//మానకొండూర్:తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ టి ఎఫ్ ఫీజు బకాయిల విడుదల చేయాలని 400 మంది మెనేజిమెంట్ సభ్యులతో ధర్నా చౌకులో ధర్నా,మహా ర్యాలీ నిర్వహించామని శాతవాహన యూనివర్సిటీ కళాశాలల యజమాన్యం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు శ్రీపాద నరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలలను నడపడం భారంగా మారింది అన్నారు.సిబ్బందికి జీతాలు చెల్లించ లేక, భవనాలకు అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం అన్నారు. చాలా సార్లు మా ఆవేదనను ప్రజా ప్రభుత్వము లోని నాయకులందరినీ కలిసి విన్నవించాము అన్నారు. చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు ప్రభుత్వం 5% మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన మాలో ఆందోళన తీవ్రతరమైంది అన్నారు. సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరిగింది అన్నారు. ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలి అని మా నిరసనను తెలియజేస్తున్నాము.ఒకవేళ ప్రభుత్వం స్పందించి మాకు 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని, అవసరమైతే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించమని తెలియజేస్తున్నాము.కావున ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ కళాశాలల యజమాన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి




మనప్రజాప్రతినిధి//వరంగల్:-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటైన విమర్శలు మాజీ ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//హాలియా:కాంగ్రెస్ పాలనలో హాలియా పట్టణం లోని మినీ స్టేడియం అభివృద్ధి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో పట్టణ ప్రజలు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ దృష్టికి తీసుకోని రాగ మినీ స్టేడియాన్ని పరిశీలించడం జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వంలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి జరిగింది ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను తీసుకొచ్చిన నిధులనే ప్రారంభోత్సవం చేశారు తప్ప మీరు కొత్తగా నిధులు తెచ్చింది ఏమీ లేదు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పై ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేయడం తగదు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాలియా, నందికొండ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగింది అందులో అడ్మినిస్ట్రేషన్ కింద 25 కోట్ల రూపాయలు కింద 10 కోట్ల తీసుకరావడం జరిగింది.ఈ 10 కోట్ల రూపాయలలో ఎనిమిదిన్నర 8.5 కోట్ల రూపాయలు ఎడమ కాలువ బండ్ బ్యూటిఫికేషన్ కోసం ఖర్చు చేయగా 75 లక్షల రూపాయలు మినీ స్టేడియం గ్రౌండ్ నిర్మాణం కోసం కేటాయించగా మరో 75 లక్షల రూపాయలు ప్రధాన రహదారి నుంచి గ్రేవ్ యాడ్ కు వెళ్లేందుకు లింక్ రోడ్డు నిర్మాణం కోసం 75 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. హాలియా, నందికొండ మున్సిపాలిటీలలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్ పథకం కింద 59 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగింది . అందులో హాలియా మున్సిపాలిటీకి 15 కోట్ల 20 లక్షల రూపాయలు నందికొండ మున్సిపాలిటీకి 44 కోట్ల లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది.ఆయా నిధులతో మంచినీటి ట్యాంకులు నిర్మాణంతో పాటు 100 కిలోమీటర్ల మేర వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది అవగాహన రాహిత్యంతో ఎమ్మెల్యే తప్పుగా మాట్లాడుతున్నాడు. గత ఎమ్మెల్యే నిధులను తెచ్చి అనవసరమైన వాటికి ఖర్చు చేశాడని మాట్లాడడం సరికాదు కింద తెచ్చిన నిధులను పార్కుల అభివృద్ధి సుందరీకరణ కోసం ఉపయోగించాలి కానీ ఇతర అవసరాల కోసం ఖర్చు చేస్తామంటే ప్రభుత్వం నిధులు ఇవ్వదన్న కనీస అవగాహన లేకుండా ఎమ్మెల్యే మాట్లాడడం సరైనది కాదుహాలియా మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకున్నది కాంగ్రెస్ వాళ్లు ఈ ప్రాంత యువకులు క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని మినీ స్టేడియం తీసుకువస్తే ఇది మాస్థలం అంటూ కాంగ్రెస్ నాయకులే కోర్టులో వేసి అభివృద్ధిని అడ్డుకున్నారునాగార్జునసాగర్ అభివృద్ధిపై ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి లేదు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే తపన ఆరాటం కూడా లేదు 40 ఏళ్లలో ఏనాడు కూడా ఆయన ఈ ప్రాంత యువకులతో కలగలిసిన సందర్భం లేదు. యువత అభిరుచులను ఇష్టాఇష్టాలను తెలుసుకున్న దాఖలాలు లేవుముఖ్యమంత్రి మా జేబులో ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే అదే ముఖ్యమంత్రిని ఒప్పించి, మెప్పించి నాగార్జునసాగర్ అభివృద్ధి కోసం ఏడాదికాలంగా ఎందుకు నిధులు తీసుకురాలే ఎమ్మెల్యేకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అదనపు నిధులను తీసుకురావాలి ఆగిపోయిన పనులన్నీ వెంటనే వేగాంతంగా పూర్తి చేయాలిహాలియా మున్సిపాలిటీలో మినీ స్టేడియం నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం,వెజ్ నాన్ వెజ్ మార్కెట్, షాదిఖాన నిర్మాణం చేపట్టడం, గిరిజన భవనాన్ని పూర్తి చేయడం, డిజిటల్ లైబ్రరీ నిర్మాణాన్ని పూర్తి చేయడం,తదితర అంశాలపై ఎమ్మెల్యే దృష్టి సారించాలే తప్ప బిఆర్ఎస్ పార్టీ పైన తప్పుడు ప్రచారం చేయడం తగదుగత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయకపోవడం కొత్తగా నిధులను తీసుకురాకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనం .గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో కొత్త పుంతలు తోక్కిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఏడాదికాలంగా అభివృద్ధిలో వెనకబడిపోయింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరకుల వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు,యూత్ అధ్యక్షులు సైదా చారి, బిఆర్ఎస్ నాయకులు బందిలి సైదులు,రావుల లింగయ్య,మాలే ధర్మారెడ్డి, బొమ్మిశెట్టి ఆంజనేయులు,రెడ్డిపల్లి జానకి రాములు,యడవెల్లి నాగరాజు,జానపాటి యల్లయ్య, మారేపాక మల్లేష్ (గాయత్రి ట్రావెల్స్), నగేష్, వంశీ, అజయ్, భాస్కర్,గుండ్ల సాయి కుమార్,శ్రవణ్, మహేష్,చిట్టీమల్ల శివ, ఐతబోయినా సతీష్ తదితరులు పాల్గొన్నారు.


# దారి కబ్జా గ్రామస్తులు నిరసన



మనప్రజాప్రతినిధి//నాగల్ గిద్ద:నాగల్ గిద్ద మండలం ముక్తాపూర్ శివారులో పణది దారి కబ్జా చేశారంటూ నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు. నాగల్ గిద్ద మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామం నుండి కేశ్వర్ గ్రామానికి వెళ్లే ప్రణది. నడక దారిని స్థానిక ఓ ఫామ్ ల్యాండ్ యజమానులు దారిని ఆక్రమించుకొని దారిని కబ్జాచేశారంటూ శనివారం గ్రామస్తులు ఫామ్ ల్యాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే జరిపి పహ్నాది దారిని కబ్జా చేసిన యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇదే విషయమై త్వరలో అధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ మొగిలయ్య ను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//తిరుమల గిరి:తిరుమలగిరి (సాగర్ )మండలం, కొంపెల్లి గ్రామం..మాజీ ఉప సర్పంచ్ లింగాల మొగిలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడటం వలన వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నాగార్జుసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, శాగం కోటి రెడ్డి,పల్లె నరేష్, బయ్యా రవి,వేషాల ఏడుకొండలు, జంగాల చెన్నయ్య, జంగాల సైదులు,బొలిగొర్ల వెంకన్న, బోలిగొర్ల రవీందర్, గోగు ప్రమోద్, రావుల పాటి మహేష్, దేవరకొండ మోహన్, ఊర ఏసు, పల్లె శ్రవణ్ కుమార్, పల్లె సాగర్ బాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది



**-కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది**
**-తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్**
**-దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**
**-కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఎద్దేవా చేశారు**

మన ప్రజాప్రతినిధి//దుబ్బాక: తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో మొండి7 చేయి చూపడం దారుణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్న, తెలంగాణ ప్రజలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మొదటి నుండి వివక్ష చూపుతుంది అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. తెలంగాణకు అన్ని రంగాలలో కేంద్ర బడ్జెట్ అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్ల నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

# పరామర్శించిన కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీ ధర్ రావు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట వాస్తవ్యులు మరియు కెవిఆర్ ఫౌండేషన్ సభ్యులు కిరణ్ గౌడ్ తమ్ముడు బాలక్రిష్ణ హార్ట్ స్ట్రోక్ తో మరణించాడని విషయం తెలుసుకొని వారిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//హాలియా:బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొనాల శివయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాలియా పట్టణ కేంద్రం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొనాల శివయ్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరకుల వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురబి రాంబాబు,యూత్ అధ్యక్షులు సైదా చారి, బిఆర్ఎస్ నాయకులు బందిలి సైదులు,రావుల లింగయ్య,మాలే ధర్మారెడ్డి, బొమ్మిశెట్టి ఆంజనేయులు, యడవెల్లి నాగరాజు,జానపాటి యల్లయ్య, మారేపాక మల్లేష్ (గాయత్రి ట్రావెల్స్), నగేష్, వంశీ, అజయ్, భాస్కర్,గుండ్ల సాయి కుమార్,శ్రవణ్, మహేష్,చిట్టీమల్ల శివ, ఐతబోయినా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ లో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు




మనప్రజాప్రతి నిధి//వరంగల్: ఆర్యవైశ్యులకు కులదేవతగా కొలుసుకునే వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ రామన్నపేట లోని వాసవిమాత దేవాలయంలో వాసవి క్వీన్స్ వనిత క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో అమ్మవారికి , ప్రత్యేక పూజలు,అర్చన క్లబ్ ప్రెసిడెంట్ వందనపు బిందు, ట్రెజరర్ పబ్బ శ్వేత క్లబ్ సభ్యులు నిర్వహించారు. క్లబ్ జంజాం కరుణాకర్, ఉప్పుల మల్లికార్జున్ విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం 200 మంది పైగా బీద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేసారు. క్లబ్ సభ్యులు సంక అన్నపూర్ణ, ఇతర భక్తులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి



మనప్రజాప్రతినిధి//ఆందోల్: పురుగుల మందు సేవించి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన గుబ్బల పోచమ్మ(75) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుందేదని నొప్పి భరించక శనివారం ఉదయం గుర్తుతెలియని పురుగుల మందు సేవించిందన్నారు. అపస్మారక స్థితిలో పోచమ్మ పడి ఉండగా గమనించిన కూతురు వెంటనే చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు.. కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు

# పెద్దమ్మ ఆశీస్సుల తో తొర్నాల కు గోదావరి జలాలు...



**-పెద్దమ్మ దీవెన తో అందరికి అన్నింటా మజరగాలి..**
**-సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లోని**
**-పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లో జరుగుతున్న పెద్దమ్మ అమ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కాలం తో పని లేదు కాళేశ్వరం నీళ్ల తో రంగనాయక సాగర్ ద్వారా పుష్కళంగా గోదావరి జలాలు వస్తున్నాయని. అమ్మవారి ఆశీస్సుల తో గోదావరి జలాలతో గ్రామ గత మూడు ఏళ్లుగా రెండు పంటలు పండిస్తూ రైతులు సంతోషం గా ఉన్నారన్నారు.. అమ్మావారి దయ దీవెన మన అందరి పై ఎల్లప్పుడూ ఉండాలని అందరికి అన్నింటా మంచి జరగాలని ఆకాంక్షించారు.

# నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్



**-ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు గ్రామాల్లో అధికారుల బృందం తనిఖీలు**

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా, నీటి సమస్య రాకుండా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. షెడ్యూల్ విడుదల...రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి..? నీటి సరఫరా పై ఆరా తీశారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని, ఈ మేరకు ఆయా మండలాల వారీగా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. దీంతో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిద్ధం చేయనున్నారు.



# బీసీవై పార్టీ



మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. ఉత్తర ప్రదేశ్, అయోధ్య జన్మభూమి రామ మందిరము లో అయోధ్య రామ మందిరంలో మిస్ ఇండియా 2016 హేమ కుటనిస్, బాడీ బిల్డింగ్ ఛాంపియన్ ఉదయ్ కుటనిస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరానికి ప్రతిరోజు తరలిస్తూ వస్తున్నటువంటి శ్రీరామ భక్తులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# అసత్య ప్రచారాలు మానుకోవాలి



మనప్రజాప్రతినిధి//దుబ్బాక: సోషల్ మీడియా మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలిదుబ్బాక పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్శేర్ల కైలాస్ వైస్ చైర్మన్,వైస్ చెర్మన్ కాల్వ నరేష్, అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.నిన్నటి రోజు దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాతూరి అంజిరెడ్డి అనే రైతు తన తల్లి గారైన పాతూరి గాలవ్వపై ఎల్టి లోన్ గతంలో పూర్తిగా కట్టేసి ఎకౌంట్ క్లోజ్ చేసిన విషయం అలాగే క్రాఫ్ లోన్ 60,000 డిసిసి బ్యాంకు ద్వారా తీసుకుని దానికి 2023 డిసెంబర్ వరకు రుణమాఫీ లో 62000 పోగా మిగిలిన మొత్తం 16205 రూపాయలు మిత్తిలు చెల్లించాలని అధికారులు కోరగా వారిపై దూషణలు చేస్తూ పత్రికా సోదరులకు తప్పుడు ప్రచారాన్ని అందించి అధికారులు నా దగ్గర లంచం అడుగుతున్నారని మాధ్యమికాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సరైనది కాదు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంతోమంది సభ్యత్వంతో కూడుకున్న రైతులు ఉన్నారు రైతులను తప్పు ద్రోవ పట్టించద్దని కోరారు.